# అందని ఆశయం : :

రచన:
శ్రీ కూతురు రాంరెడ్డి

తను కాలేజీ చదివే రోజుల్లో కాలేజీ హీరోలందరూ భవానిని సినిమా తార అన్నారు.

సినిమా తారలంటే గిట్టనివారు భూలోక రంభ అన్నారు.

తోటి విద్యార్థినులు ఆమెను 'క్లియోపాత్ర' కంటే అందంగా ఉన్నారన్నారు.

వచ్చినంత సాహిత్యాన్ని గుప్పించి మరో రకం మనుషులు భవానిని తెగ వర్ణించారు.

వాటితో ఆమె మరీ పొంగి ఆ రోజుల్లో పూటకో జత గుడ్డలు మార్చేది.

బిగిసిన పాల్గారు శరీరానికి చక్కని మాచ్ ఎన్నుకునేది.

రకరకాల పద్ధతుల్లో చీర కట్టేది.

ఒక రోజు మణికట్టు వరకు చేతులున్న జాకెట్ వేసుకునేది.

ఒక రోజు అర్ధ చంద్రాకారం బొట్టు, మరో రోజు సూర్య బింబం బొట్టు, ఇంకొక రోజు నిలువు బొట్టు పెట్టేది.

రోజూ కళ్ళకు కాటుక పెట్టక పోయినా విశాలమైన కళ్లు ఎంతో అందాన్నిచ్చేవి.

వొయ్యారంగా నడుస్తూ మరాళ గమనాన్ని మరపించేది.

ఇవన్నీ చూసి — కొన్ని పురుష, స్త్రీ పురుగులు 'నువ్వు సినిమాల్లో ట్రై చేస్తే కళ్లు మూసుకొని నిన్ను ఎన్నుకుంటారు.' అన్నారు.

వారి సూచన నిచ్చెనని పట్టుకొనే భవాని కాలేజీ చదువైపోయాక సినిమాల్లో చేరాలని తీవ్ర ప్రయత్నం చేయాలనుకుంటుంది.

కాని, ఎలా?

ఆ సమయం కోసం ఎదురు చూస్తుంది;

తెగ సినిమాలు చూస్తుంది.

రకరకాల తారామణులు విభిన్న పాత్రల్లో ఎలా నటిస్తున్నారో సూక్ష్మంగా చూస్తూ జీర్ణించుకుంటుంది.

రోజూ ఇంట్లో ఎవరూ లేంది చూసి, నిలువుటద్దం ముందు నించొని కొన్ని సినిమా డైలాగులు ఎన్నుకొని వివిధ రకాల్లో రిహార్సల్ చేస్తూ.

ట్రాజడీలో ఏడుస్తుంది.

కామెడీలో నవ్వుతుంది.

ఆవేశంలో అరుస్తుంది.

బాత్ రూంలో స్నానం చేసేప్పుడు పాడుతుంది.

సినిమాల్లో చేరిపోతే పాటలు కూడా పాడుకోవచ్చునని మురిసి పోయింది.

ఇలా ఉండగా ఒక రోజు తెలుగు పేపర్లో 'నూతన నటీనటులు కావలెను' అన్న ప్రకటన పడగానే తన స్నేహితురాలు ఒక పేపరు చేత పుచ్చుకొని-సుడిగాలిలా భవాని దగ్గరకొచ్చి ప్రకటన చూపించింది.

భవాని దాన్ని చదువుకొని కొండెత్తు కెరటంలా ఒక్కసారి పొంగిపోయి—చక్కని అవకాశాన్ని చూపించి పుణ్యం కట్టుకున్నందుకు స్నేహితురాల్ని గాఢంగా కౌగలించుకుంది.

ఆమెకు స్వీట్స్ తినిపించింది.

కాఫీ త్రాగించింది.

'నీ మేలు జన్మలో మరచి పోను. నటరాజు కరుణించి నేను సినిమాల్లో చేరిపోతే నిన్ను కూడా ఆ రంగంలోకి లాక్కుంటాను. ఇద్దరం కలిసి మద్రాసులో హాయిగా సెటిలై పోవచ్చు' నంది.

ఆ రోజే ఓ కవరు తెప్పించి వివరాల కోసం రాసింది భవాని.

ఐదు రోజుల్లోగా మరో కవరు ఆమె చేతిలో కొచ్చింది.

పైన చూసింది—

ప్రొడక్షన్ వారి దగ్గర్నుంచే వచ్చిందని పొంగి పోయి-అంత విలువైన కవరును తెచ్చుకొచ్చినందుకు-తత్ఫలితంగా ఓ పది రూపాయల నోటును పోస్ట్‌మెన్‌కు ఇచ్చి పంపించింది.

గబగబా కవరు తీసుకొని తన గదిలోకెళ్ళి తలుపులు బిగించుకొని, కవరు విప్పి అందులోంచి కొన్ని కాగితాల్ని తీసి వివరాలు చదివింది.

అన్నీ ఓ. కే. అనిపించాయి.

ఎంట్రీ ఫారం తీసి, దానిలో రాయాల్సిన వన్నీ రాసి—అనుభవాలు అన్న కాలంలో 'నాటకాలు వేయలేదు కాని, బాగా నటించగలను. పాడగలను' అని రాసింది.

పది రూపాయలు మనియార్డరు చేయాల్సి ఉంటుందని వివరాలు చదివి—మనియార్డరు చేసి, రశీదు ఎంట్రీ ఫారానికి జతపరచి—మరో కవరులో పెట్టి కావాలని కళాశాల రోజుల్లో తీయించుకున్న పది ఫోటోలు ఆ కవరులో పెట్టి—మరు రోజే తాను స్వయంగా పోస్టాఫీసు కెళ్ళి కవరు రిజిస్ట్రేషన్ చేసింది.

మరో వారం తిరక్కుండానే ఓ కవరొచ్చింది భవానికి.

అది విప్పి అందులోంచి వచ్చిన ఒక్కగానొక్క కాగితాన్ని తీసి చదివింది—

తన ఫోటోలూ—వివరాలూ ప్రొడక్షన్ వారు అందుకున్నట్టు, తను వారికి నచ్చినట్టూ, ఫలానా రోజు తనను ఫలానా చోటికి ఇంటర్వ్యూకు రావలసిందని చదువుతున్న భవాని హృదయం దూదిపింజై ఆకాశంలో ఎగిరి గాలిలో హాయిగా ఆడుకోసాగింది.

కవరును అక్కడే టేబుల్ పై ఉన్న నటరాజ విగ్రహం ముందుంచి దేవుడికి రెండు చేతులు జోడించి తను సినిమాల్లో చేరిపోతే దేవుడిని వెండి విగ్రహంగా చేయించి నిత్యం పూజిస్తానంది.

ఆ రోజునుండి భవాని ప్రతి తెలుగు సినిమా ఒక్కటే కాదు, హిందీ, తమిళం, మలయాళం—ఏ భాషా చిత్రాలు అందుబాటులో ఉంటే అవి చూస్తుంది. మిత్రులను సంప్రదిస్తుంది. జకిలీగానో—కావాలనో వారిచ్చిన ఆశీర్వాదాలకు పొంగి పోతుంది.

ఎంతగానో ఎదిరి చూస్తేగాని ఆ ఇంటర్వ్యూ రోజు రాలేదు. ఆ రోజు వచ్చింది.

ఉదయం ఏడు గంటలకే లేచింది.

తలంటి పోసుకుని నటరాజ విగ్రహానికి నిండు మనస్సుతో మొక్కుకుంది.

చక్కగా తలను దువ్వుకొని నలుగురి స్నేహితురాళ్ళతో ఎన్నిక చేయించిన చీర కట్టుకుంది.

బుగ్గన చిన్న కాటుక చుక్క పెట్టుకొని, పెదవులకు లైట్ గా లిప్ స్టిక్ రుద్దుకుంది.

మేకప్ కిట్ ను వ్యానిటీ బ్యాగ్ లో సర్దుకొని, కాళ్ళకు కొత్తరకం హైహీల్స్ ధరించి, ఇంట్లోంచి కదలి రిక్షా ఎక్కింది.

తను ఇంటర్వ్యూ జరిగే చోటుకి చేరడానికి ఎంతో సేపు పట్టలేదు.

ఏవో ఆలోచనల్లో పడి రిక్షా వాడికి వ్యానిటీ బ్యాగు లోంచి ఓ ఐదు రూపాయల నోటు తీసి ఇచ్చింది.

వాడు అదే ఛాన్సు అనుకొని గబగబా రిక్షాతో పక్షల్లే ఎగిరి పోయాడు.

అదొక పెద్ద మేడ—

ఆ మేడ ముందు కొన్ని వందల మంది పురుషులూ, ఇరవై మంది స్త్రీలూ సీతాకోక చిలుకల్లా ఉన్నారు.

పురుషులందరికీ ముప్పయ్యేళ్ళలోపుంటాయి.

చక్కగా సూటు ధరించి ఒకరికంటే ఒకరు మించి కొందరున్నారు.

ఎందుకూ పనికిరాని మరి కొందరూ ఉన్నారు.

స్త్రీలు కూడా అంతా పాతికేళ్ళలోపే ఉన్నారు.

అందంలో భవానిని మించి ఎవరూ లేరు.

ఒకరు పిల్లగజంలా ఉంటే—మరొకావిడ ఒంటె పిల్లలా ఉంది.

మరి కొందరు గ్లామర్ లెస్—

వాళ్ళందర్నీ చూస్తుంటే అయోమయంగా తోచింది భవానికి.

'ఇంత మందిలో ఎవర్ని ఎన్నుకుంటారబ్బా' అనుకుంది.

మరోసారి అందరికేసి పరీక్షగా చూసింది.

కొందరు ఏవో నాటకం పుస్తకాలు పట్టుకొని ఒంటరిగా డైలాగ్స్ డెలివరేషన్ చూసుకుంటున్నారు.

మరి కొందరు ఒకరికొకరు ఆక్షన్స్ రిహార్సల్స్ చేసుకుంటున్నారు.

ఇక ఆడవారు చాలా మంది ఎప్పుడూ మేకప్ కిట్ తీసి మినీ మిర్రర్ లో మొహం చూసుకుంటూ పౌ

పాడరు మొహాలకు పట్టిస్తూ చెదిరిపోయిన కురులను సరి చేసుకుంటున్నారు.

అంత మంది ఏదో ఒకటి చేస్తుంటే తానేదో చేయాలనుకుంది భవాని.

మేకప్ కిట్ తీసి అద్దంలో మొహం చూసుకుంది.

కళాకాంతులీనుతున్న మొహాన్ని ఏం చేయలేక ఊరుకుంది.

కొంచెం సేపట్లో ఒక వ్యక్తి మేడలోంచి బయటికొచ్చి "మరో అరగంటలో ఇంటర్వ్యూ మొదలవుతుంది. దయచేసి అందరూ వచ్చి ఇలా వరండాలో కూర్చోవాలి" అని వెళ్ళిపోయాడు.

అందరూ వరండాలోకెళ్ళారు.

వరుసగా అమర్చబడిన విలువైన మెత్తటి కుర్చీలలో అందరూ కూర్చున్నారు.

భవాని తనూ వెళ్ళి ఒక కుర్చీలో కూర్చుని, ఈ మారు తనకు పరిచయమున్న మొహాలేమైనా ఉన్నాయేమోనని అందరినీ పరీక్షగా చూసింది.

కాని, అన్నీ కొత్త మొహాలే.

దూర ప్రాంతాలనుండి వచ్చినట్లున్నాయి ఆ మొహాలు.

ఉన్నట్టుండి ఆమె ప్రక్కనే కూర్చున్న ఒక అమ్మాయి "మిమ్మల్ని చూడగానే ఐపోతారు. ఏం అడక్కుండా మిమ్మల్ని ఎన్నిక చేసుకుంటారు." అంది భవానితో.

'నిజంగానా?' అనుకుంది భవాని-"మీకు నాటకానుభవమేమైనా ఉందా?" అని అడిగింది ఆమెను.

ఆమె "ఉంది. నాకిప్పుడు ఇరవై నాలుగేళ్ళు. పదిహేనో ఏటినుండి నాటకాలలో పాల్గొంటున్నాను. ప్రముఖ నాటక దర్శకుల దర్శకత్వంలో చేసి, వారు చూపించిన నటనను జీర్ణించుకొని ఎన్నో నాటకాలలో బహుమతులు అందుకున్నాను." అంది గర్వంగా.

"అయితే మీరు తప్పకుండా ఎన్నికవుతారు." అంది భవాని, తన గురించి ఆలోచించుకుంటూ.

ఆమె చెప్పిన అనుభవాన్ని బట్టి తనలో నిరుత్సాహం రేకెత్తింది.

అరగంట అప్పుడే గడిచి పోయింది.

ఇంటర్వ్యూ మొదలైంది.

ఒక్కొక్కరి పేరు పెట్టి పిలుస్తున్నాడొక వ్యక్తి.

ఎక్కువగా ఉండడం వల్ల ముందు పురుషుల ఇంటర్వ్యూ మొదలెట్టారు.

ఒక్కొకరి పేరు రాగానే లేచి అన్నీ సరిగా సర్దుకొని వెళ్ళి ఐదు నిముషాల్లో తిరిగి వచ్చి-బయటికెళ్ళి ఏవేవో చెప్పుకుంటున్నారు.

పురుషుల ఇంటర్వ్యూ ఐపోయింది.

ఇక స్త్రీలు ఒక్కొక్కరి పేరు వస్తుందనగా మరో సారి మొహాన్ని మేకప్ చేసుకొని సౌందర్యాలొలక బోస్తూ వెళ్ళి వస్తున్నారు.

పదకొండో నంబరు భవానిని పిలిచారు.

ఆమెలో ఏదో అనూహ్యమైన భయం కూడుకున్నా ధైర్యం కూర్చుకొని లోపలికెళ్ళింది.

లోపల ఇద్దరు వ్యక్తులు కూర్చొని ఉన్నారు.

ఒక వ్యక్తి తలపైని సగం వెంట్రుకలు ఊడి పోయాయి.

మరొకతను మధ్య వయసులో ఉంటాడు.

తను లోపలికెళ్ళగానే వాళ్ళిద్దరూ ఆమెను గుచ్చి గుచ్చి చూస్తూ బుద్ధ విగ్రహాల్లా ఉండిపోయారు.

లిప్తకాలం తర్వాత ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు.

కళ్ళతో ఏవేవో మూగ భాషలు చేసుకున్నారు.

"నమస్తే సార్." అంది భవాని రెండు చేతులు జోడించి.

వాళ్ళిద్దరూ తేరుకున్నారు.

అందులోని పెద్ద మనిషి ఖాళీగా ఉన్న కుర్చీని చూపిస్తూ కూర్చోమన్నాడు.

భవాని థాంక్స్ చెప్పి కూర్చుంది.

అతనేదో అడగడానికి ముందున్న కాగితాల్ని అటూ ఇటూ తిరగేసి "నీ పేరేంటమ్మా?" అని అడిగాడు.

"భవాని," హుషారుగా చెప్పింది.

"ఏమైనా చదువుకున్నావా?"

"చదువుకున్నానండి."

"ఎంతవరకు?"

(సశేషం)

Edited and Published by A. N. Raghavachar, No. 6-B, Murugesamudali Street, Madras-600001
Printed by G. Kulasekaram at Giridhar art Printers 17&19, Badrian Street, Madras-600001

# అందని ఆశయం : :

రచన :
శ్రీ కూతురు రాంరెడ్డి.

(గతసంచిక తరువాయి)

"టీచర్స్ పూర్తయింది."

"తల్లి, తండ్రీ...?"

"ఉన్నారండి."

"చదువెప్పుడు పూర్తి చేశావు?"

"గత సంవత్సరం."

"నీ కెవరైనా అన్నలూ, తమ్ములూ...?"

"ఎవరూ లేరండి."

"ఊ...మీకు సినిమాల్లో చేరాలన్న ఉత్సాహం ఎప్పుడు కలిగింది?"

"గత సంవత్సరమే."

"నాటకానుభవమేమైనా ఉందా?"

"లేదండీ. కానీ బాగా నటించగలను."

"పాడడం?"

"వచ్చు."

"నృత్యం?"

"రాదండి."

"మీ హైటు ఎంత ఉంటుంది?"

"ఐదడుగుల ఆరంగుళాలు."

"వయస్సు...?"

"పద్దెనిమిదేళ్ళు మొన్నటికే నిండాయండి."

"మీరు సినిమాల్లో చేరిపోతే మీ అమ్మా, నాన్నల కేమైనా అభ్యంతరమా?"

"అబ్బే, లేదండి."

"మీ కేపాత్రలంటే ఇష్టం?"

"ఏదైనా ఫరవాలేదండి."

పెద్ద మనిషి ఇక అడగడం పూర్తి చేసి ప్రక్కన ఉన్న వ్యక్తి వైపు చూశాడు.

భవానిని పెద్దమనిషి అక్కడే కూర్చోమన్నాడు.

ఇద్దరూ కలిసి ప్రక్కగదిలో కెళ్ళారు.

భవానికంతా అయోమయంగా తోస్తోంది.

వాళ్ళు అలా ఎందుకు వెళ్ళిపోయారో ఆమెకు అర్థం కాలేదు.

అప్పుడప్పుడు ఉమా, గౌరి, పార్వతి చెప్పినట్లు దీంట్లో ఏం మోసం లేదు కదా?

వాళ్ళిద్దరూ బయటకొచ్చి యథాస్థానాల్లో కూర్చున్నారు.

పెద్దమనిషి-"భవానీ, మిమ్మల్ని మేం సెలెక్టు చేసుకున్నాం." అన్నాడు.

భవాని మొహం ఒక్కసారిగా గులాబీ పువ్వులా వికసించింది.

కళ్లు పెద్దవి చేసి ఆశ్చర్యంగా చూస్తోంది.

ఆనందంలో ఉక్కిరిబిక్కిరై పోతుంది.

తనిప్పుడెక్కడుందో తనకే తెలియడంలేదు.

ఏవో లోకాల్లో తేలిపోయింది.

నటరాజు కరుణించాడనుకుంది.

తన అదృష్టం పండిందనుకుంది.

ఆకాశమంత దూరాన ఉన్న ఆశయాన్నందుకున్నాననుకుంది.

ముందు దేవుడికి మనస్సులోనే నమస్సులు చెప్పుకొని-"థాంక్స్ సార్!" అంది తేలిగ్గా కుర్చీలోంచి లేచి.

'ఇక నువ్వు వెళ్ళొచ్చు కొద్ది రోజుల్లో నీ కాల్ షీట్ పంపిస్తాం. మీరు మాత్రం తప్పకుండా రావాలి" అన్నాడు పెద్ద మనిషి.

"తప్పకుండా వస్తాను సార్! మీరు కాల్ షీట్ పంపించారంటే చాలు, ఎక్కడున్నా - ఎలా ఉన్నా పక్షుల్లే రెక్కలు కట్టుకొని మీదగ్గర వాలి పోతాను." అని ఏదో అనుమానం వచ్చినట్లు "సార్, నాదొక చిన్న రిక్వెస్ట్" అంది భవాని.

ఏంటన్నట్లు చూశాడు పెద్దమనిషి.

"దయచేసి నా స్థానంలో మీరు మాత్రం మరెవ్వరినీ నియమించకండి సార్. మీరు తీసే చిత్రానికి నాకెంత డబ్బిచ్చినా సరే!" అంది.

ఆమెలోని ఉత్సుకతనూ, అమాయకత్వాన్ని చూస్తూ శీఘ్రగా నవ్వుతూ పెద్దమనిషి– "నీలాంటి భయం పెట్టుకోకు భవానీ,...నిన్ను చూస్తుంటేనే అతి త్వరలో తారాపథాన్నందుకునేలా ఉన్నావు. ఎవరైనా అమ్మాయి పైసా తీసుకోకుండా నటిస్తానన్నా సరే, నిన్ను మాత్రం మేం కాదనం." అన్నాడు.

"అదే, ఇక నే వెళ్తాను సార్!" అని మరోకసారి అక్కడున్న ఇద్దరికీ నమస్కరించి రివ్వున పిట్టలా రోడ్డు మీదికి పరుగెత్తింది భవాని.

తొందరగా ఇల్లు చేరుకోవాలని అంత దూరంలో ఉన్న టాక్సీని కేకేసి అందులో కూర్చొని అడ్రస్ చెప్పింది.

♦ ♦ ♦

మర్నాడు ఉదయాన్నే లేచింది భవాని.

స్నానం చేసింది.

తన గదిలోకెళ్ళి చక్కగా సింగారించుకుంది.

ఎంతో జాగ్రత్తగా తను ఇంటి ముందు పెంచుకున్న చెట్ల పూలన్నీ కోసి దోసిలి నింపుకుంది.

ఆ పూలన్నీ తీసుకెళ్ళి నటరాజ విగ్రహంపై పూలవర్షం కురిపించింది.

అరగంటసేపు జోడించిన చేతులను విడిపోనీయకుండా–మూసిన కన్ను తెరవకుండా పూజించింది.

తొమ్మిది గంటలకల్లా టిఫిన్ తీసుకొని, కాఫీ త్రాగి శశి ఇంటికెళ్ళింది భవాని.

తను వెళ్ళేసరికి శశి ఇంట్లో కనుపించలేదు.

"శశి ఇంట్లో లేదా?" అని అడిగింది–ఆమెకు ఎదురు గది నుండి వస్తున్న శశి తల్లి పార్వతమ్మను.

"నువ్వా, భవానీ...! ఏంటీమధ్య పూర్తిగా కనుపించడం లేదు." అని పార్వతమ్మ–భవాని నుండి తను అడిగిందానికి ఏ సమాధానం రాకపోయేసరికి–శశి స్నానం చేస్తుంది. అలా రూంలోకెళ్ళి కూర్చో భవానీ." అని చెప్పి భవానితో తనకేం పని లేనట్టు వంటింట్లోకి వెళ్ళి పోయింది.

భవాని శశి రూంలోకెళ్ళి కూర్చుంది.

నిజంగా తను రాక చాలా రోజులే అయింది.

ఇల్లంతా ఏదో మార్పుతో కనిపిస్తుంది.

ముఖ్యంగా శశి గది—

బుక్ షెల్ఫ ఇదివరకు ఉన్న చోట్లో లేదు.

దానికి స్థాన చలనం కల్గింది.

చక్కని సీనరీస్‌తో గది ఎంతో అందంగా ఉంది.

కొంచంసేపు గదంతా చూశాక తనకు ఏం తోచడం లేదు.

అక్కడే రౌండ్ టేబుల్‌పై ఉన్న ఒక పుస్తకాన్ని తీసి తిరగేయసాగింది.

మధ్య గదిలో ఒకసారి గోడగడియారం పది గంటలు కొట్టి ఊరుకుంది.

కొంచం సేపటికి శశి తడిగా ఉన్న వెంట్రుకలని తువ్వాలుతో తుడుచుకుంటూ గదిలో కొచ్చింది.

రావడంతోనే కుర్చీలో కూర్చున్న భవాని కనిపించింది.

"భవానీ, నువ్వా. ఎంతసేపైంది వచ్చి?" అంది వెంట్రుక కొసల్ని చేతితో జోడిస్తూ.

"పావుగంటైంది." చేతిలోని పుస్తకాన్ని రౌండు టేబుల్‌పై పడేసి–'ఇప్పుడా స్నానం చేసేది. ఈ మధ్య మరీ మొద్దువై పోతున్నావు" అంది భవాని.

శశి యథాలాపంగా నవ్వి ఊరుకుంది.

ఆమె అలా ఊరుకుండడం భవానికి కాస్త బాధాకరమనిపించింది.

తను శశి దగ్గరకు రాగానే తనను ఉక్కిరి బిక్కిరి చేస్తూ "సెలెక్షన్ ఏమైంది" అని అడుగుతుందనుకుంది భవాని.

ఒకవేళ తను సినిమాల్లో చేరడం శశికి ఏ కోశాన ఇష్టం లేదేమో!

అలా ఉండడానికి వీల్లేదు.

ఎందుకంటే పేపర్లో అడ్వర్టయిజు పడగానే తానేగా తనకు చూపించింది.

శశి అద్దం ముందు నించుని వెంట్రుకలని బిగకట్టి కొద్ది సన్నగా ఉన్న రబ్బరును తొడిగి, మొహానికి లైట్‌గా పౌడరు కొట్టించి — భవానికెదురుగా వచ్చి కూర్చుంది. 'ఏంవిటాలోచిస్తున్నావు, ఇక చెప్పు విశేషాలు" అంది.

భవానికి రవ్వంత కోపమొచ్చింది.

'సంగసాచి, ఎదుటి వ్యక్తిని ఎలా ప్రోత్సహించాలో తెలియని బ్రూట్' అంటూ మనస్సులోనే తిట్టుకుంది.

శశి ఒక్కసారిగా ఏదో జ్ఞాపకం వచ్చినట్లు "అన్నట్లు, మరిచే పోయాను. నిన్ననేగా యాక్టర్సి ఇంటర్వ్యూ ఐంది, ఏమైంది? నిన్న పొద్దునే మీ ఇంటికొచ్చి, నీతో వద్దామనుకున్నాను. కాని, అమ్మకు ఒంట్లో బాగుండలేక — నేనే వంట చేస్తుండి పోవడంవల్ల రాలేక పోయాను. ఎలా జరిగింది? ఎంత మందొచ్చారు?" అని అడిగింది ఉత్సుకతతో.

ఇప్పటిగ్గాని భవాని మనస్సుకు స్వస్థత కల్గింది.

నిన్న జరిగిన తన ఇంటర్వ్యూ విషయాలన్నీ చెప్పింది.

తను సెలెక్టు ఐనట్లు చెప్పింది.

దాంతో శశి ఆనందంతో పొంగిపోతూ — కుర్చీలోంచి భవానిని లేమ్మని, అమాంతం పెనవేసుకుని 'నిజంగా నువ్వు చాలా అదృష్టవంతురాలివి." అంటూ ఆమెను ఉక్కిరి బిక్కిరి చేసేసింది.

భవాని భరించలేక విడిపించుకుంటూ — "అబ్బ! ఉండవే... ఊపిరాడడం లేదు" అంది.

శశి పట్టు వదిలింది.

"అసలు నేను నీకు ఆ రోజు అడ్వర్టయిజ్‌మెంట్ చూపెట్టక పోతే ఈ రోజు నీకీ అదృష్టం పట్టేది కాదు. ఇందుకు నాకేం పార్టీ ఇస్తావ్ చెప్పు?' అంది శశి.

భవానికంటే తనకే ఎంతో గర్వం, ఉత్సాహం ఉప్పొంగింది.

బనియన్ల తయారింపులో
మా ప్రత్యేక తయారింపులు
★ గాయత్రి ఫైన్ — సరైన కొలత
★ విస్‌పా ఫైన్ — సరైన కొలత
★ T.N.H స్పెషల్ — సరైన కొలత
★ హాంక్ కాంగ్ — (రీసైజు)
★ నైలాన్ బనియన్లు (రీసైజు)
T.N.H TRADE MARK
తయారించువారు:
ది నంజప్పా హొజియరీస్ తిరుపూరు-2

"నువ్వే పార్టీ కోరుకుంటే అదే ఇస్తాను. నిజంగా నా అదృష్టానికి దారి చూపించింది నీవు. ఊఁ, కోరుకో" అంది భవాని.

"ఇప్పుడే పార్టీ వద్దు. నీ మొదటి చిత్రం రిలీజయ్యాక అప్పుడడుగుతాను పార్టీ ఇమ్మని. సరేనా?" అంది శశి.

"సరే"నని ఒప్పుకొని చిన్నగా నవ్వి ఊరుకుంది.

ఇద్దరూ రెండు గంటలవరకు ఏవేవో కబుర్లు మాట్లాడుకున్నారు. "విశ్రాంతిలో పాకీజా నడుస్తుందట, వెళ్తామా?" అంది శశి.

భవాని చిన్నగా నవ్వి "నన్ను సినిమాకు వెళ్దామని అడగడమేమిటే? నేనెప్పుడైనా రెడీయే." అంది.

"ఐతే ఈ పూట ఇక్కడే భోజనం చెయ్యి. ఇక్కడి నుండే సినిమాకెళ్దాం." అంది శశి.

"భోజనం చేయలేను బాబూ! ఇంట్లో తినే వచ్చాను."

"అబద్ధమాడుతున్నావ్! అంత పొద్దున్నే మీ అమ్మ అన్నం వండిందేటి."

"టిఫిన్ చేసొచ్చాను."

"ఐతే ఆ టిఫిన్ ఇప్పటికి అరక్కుండా ఉండా వీల్లేదు. ఇప్పుడు నువ్వు మా ఇంట్లో భోజనం చేయాల్సిందే!" అంటూ వంటింట్లోకి పరుగెట్టింది శశి.

కూతురు సినిమాల్లో చేరి పోతుందని సత్యవతమ్మకూ,

వరదరాజులూ తెలియగానే ఇద్దరూ పెట్రేగిపోయి నెత్తిన నోరెట్టుకొని భవానితో "నువ్వు సినిమాల్లో చేరడానికి వీల్లేదు" అన్నారు.

భవాని ఏడ్చింది.

అన్నమూ, నీరూ లేక తన గదిలో అలక పాన్పు వేసింది.

కన్ను పొడుచుకున్నా ఆమెకు తెల్లవార్లూ నిద్ర పట్టడం లేదు.

ఏం చేయాలో–అమ్మనూ, నాన్ననూ ఎలా ఒప్పించాలో ఎటూ పాల్పోవడం లేదు.

నీరసించి పోసాగింది.

భవాని ఇంత చేసినా ఆమె తల్లి, తండ్రులకు కించిత్తైనా మనసు కరగడం లేదు.

ఆమెతో పాటు వారు కూడా కళ్ళమ్మట నీరు పెట్టుకుంటున్నారు.

భవాని మనసు మార్చే ప్రయత్నం చేస్తున్నారు.

ఒక రోజు వరదరాజు భవానితో "అమ్మా, భవానీ–దినదినానికి నువ్విలా నీరసించి పోతుంటే నేను చూస్తూ భరించలేక పోతున్నాను. ఉన్న ఒక్కగానొక్క కూతురువి. చిన్ననాటినుండి కొడుకైనా, కూతురైనా నువ్వేనని ఎంతో గారాబంగా పెంచుకున్నాం. నిన్ను చదివించి ఒక ప్రయోజకురాల్ని చేశాం. స్వతంత్రంగా ఎదిగి నిత్యం మా కళ్ళముందు కదలాడుతుంటే మా హృదయాలు ఎంతగా పరవశిస్తున్నాయో నీకు తెలియదమ్మా. ఒక చక్కని సంబంధం చూసి, ఘనంగా మూడు ముళ్లు వేయించి, నిన్ను ఇల్లు కదలనీయకుండా అల్లుణ్ణి, నిన్నూ ఈ ఇంట్లోనే పెట్టుకోవాలని ఎన్నో కలలు కంటున్నాం. ఇప్పుడు మా కలలన్నీ కల్లలు చేసి, నువ్వు సినిమాల్లో చేరి మాకు నువ్వు కళ్ళముందు కనబడకుండా పోతానంటే మా హృదయం ఎంతగా ఘోషిస్తుందో ఆలోచించు భవానీ..." అంటూ వరదరాజు కళ్ళనుండి కారుతున్న నీటిని కండువాతో తుడుచుకో సాగాడు.

తండ్రి మాటలేవీ వినిపించలేదు భవానికి.

అతని కళ్ళనీరుని చూసి మొహాన్ని అదోలా చేసుకొని ఊరుకుండి పోయింది.

"భవానీ, సినిమా లోకం గురించి నీకేం తెలియదమ్మా! అదొక విషవలయం. అక్కడి ప్రతి మగాడూ ప్రతీ ఆడదాన్ని ఏదో ఒకటి ఆశ చూపించి లొంగదీసుకుంటాడు. రెండు మూడు చిత్రాల్లో నటించే అవకాశం కల్పిస్తారు. ఆ తర్వాత కన్నెత్తి చూడకుండా చీకటి దారుల్లోకి తోసేస్తారు..."

వరదరాజు చెబుతున్న మాటలు ఇప్పుడు భవాని చెవుల్లోకి సూటుగా సోకాయి.

తలెత్తి అతని మొహంలోకి చూస్తూ–"అలా ఎన్నటికీ కాదు నాన్నా. మీరు పొరబడుతున్నారు." అంది.

ఇంకేం చెప్పినా లాభం లేదనిపించింది వరదరాజుకు.

"రామ్మా! భోజనమైతే చేద్దూగాని... నీకు కాల్ షీట్ వచ్చేవరకు ఆలోచిద్దాం... నువ్వు భోజనం చేయకపోతే ఇకనుండి మేం కూడా మానేస్తే..." అంటూ వెళ్ళిపోయాడు.

భవాని లేచి బాత్ రూంలోకి వెళ్ళింది.

వాష్ బేసిన్ పైన అమర్చబడిన అద్దంలో తన మొహం చూసుకొని నివ్వెరబోయింది.

మొహమంతా పీక్కుపోయింది.

కళ్లు కాంతి హీనమయ్యాయి.

జుట్టంతా రేగిపోయి తన మొహం తనకే అసహ్యమనిపించింది.

స్నానం చేసి వంట గదిలో కెళ్ళి భోజనం చేసి, తిరిగి తన గదిలోకొచ్చింది.

మనస్కరించక పోయినా ఏదో వారపత్రిక తిరగేయ సాగింది.

సాయంత్రం ఆరు గంటలు దాటింది.

భవాని మనసంతా అస్తవ్యస్తంగా ఉంది.

# పెళ్లి చూపులు

రచన : శ్రీమతి ఆకిభట్ల పద్మావతి.

సరేనమ్మా నీ ఇష్టం అటుపైన వాళ్ళ ఇష్టం అన్నారు తను చేసేది ఏదీ లేక ఉదయం బస్సులో వైజాగ్ బయలు దేరింది కవిత.

* * *

తొమ్మిది గంటలకి వైజాగ్ చేరి కాలేజీకి వెళ్ళిన కవిత తన స్నేహ బృందం చుట్టుముట్టారు. "ఏం అమ్మాయ్ తమరు క్లెవర్ స్టూడెంటని వారం రోజులు కాలేజీకి ఎగనామం పెట్టారు "అన్నారు అందరూ ఒక్కసారి.

అది కాదర్రా చాలా పెద్ద కథ వుంది అది మీ అందరికీ సాయంత్రం మన రౌండ్ టేబిల్ దగ్గరకు రండి అక్కడ కవాకమోషు విందురు గాని.

అదేమిటో వినాలని కుతూహలంగా వున్న వాళ్ళు ఎంత వేగిరం లాంగ్ బెల్ అవుతుందా అని ఎదురు చూడసాగారు.

సుచరితకి కూడా అసలు విషయం బోధపడక కవిత కళ్ళల్లోకి ప్రశ్నార్థకంగా చూస్తూ ఉండిపోయింది.

అంత తొందరగా వాళ్ళకి చెప్పటం ఇష్టంలేక తను యలమంచిలి నుండి వచ్చేముందు రోజే తన మిత్ర బృందానికి సుచరిత ద్వారా తెలియజేయాలని సుచరితకి ఒక సుదీర్ఘ లేఖ వ్రాసి పదిలంగా దాని తెచ్చింది అది వాళ్ళందరి ఎదుట చదవాలని.

బెల్ కొట్టడమే ఆలస్యం అయినట్లు ఎక్కడా ఒక నిముషం కూడా వేస్టు చేయకుండా సుచరిత ఇంటి డాబా పైకను రౌంటు టేబిల్ దగ్గర అంటే రోజా వాళ్ళు కూర్చునే కృష్ణ స్తంభం దగ్గర చేరారు.

ఇదిగో కవితా నేనొచ్చేవరకూ నీ వేమీ నా చెప్పేవా నీకూ నాకూ సరి అని ఇంకా ఏవో చెప్పబోయే సుచరిత నోటికి తన చేయి అడ్డం పెడుతూ "తల్లీ సుచీ మనది ఆడజన్మ మన మంవరం ఎల్లకాలం ఒక్క దగ్గర ఉండడం జరగదు. ఎప్పుడో ఒకప్పుడు విడిపోతాం. మీ బావ వచ్చి నీకు మూడు ముళ్ళు వేయగానే నా పని సరి ఎలాగు సరి అలాగే నా సంగతి అని పక్కున నవ్వేసింది. అది అర్థంకాని వాళ్లు కవిత ఆ మాటలకు ఎందుకు నవ్విందో చెప్పమని ముందుకి వెనక్కి చెయ్యి పట్టి లాగసాగారు.

ఉండండర్రా మరినా గొంతుక ఆరిపోయింది నవ్వి నవ్వి సుచరిత ఏదేనా నా గొంతుకలో పోసేక అప్పుడు ముఖ్య విషయం ప్రారంభం.

అయితే నేనొచ్చేవరకూ తప్పకుండా ఆగుతావని ధైర్యం అని "అక్కడ నుండి వెళ్ళాలని లేక రెండడుగులు పెట్టవరకూ వేసి" గోపీ గోపీ అని ఫ్యూన్ని కేక వేసింది.

సుచరిత పిలుపుకి క్షణంలో పైకి వచ్చాడు అతను

---

తాంపోండులో ఉన్న పూల మొక్కల మధ్య నిలబడి ఏదో ఆలోచిస్తుంది.

ఇంతలో శశి పరుగెత్తుకొచ్చింది.

ఆ సమయంలో శశి రావడంతో భవానికి మనస్సులో కుదుట పడింది.

ఎందుకంటే తన ఆశయాలతో ఆమె ఏకీభవిస్తుందని-

నిజం చెప్పాలంటే తను నటి కావడానికి శశే దారి చూపించింది.

తన తల్లి, తండ్రులు తన ఆశయాలకు భిన్నంగా ఉన్నారని చెబితే శశి ఆలోచించి ఏదైనా కొత్త దారి చూపెడుతుందేమో ననుకుంది.

"ఏం భవానీ, మధ్యాహ్నం మా ఇంటికొస్తా నన్నావుగా." అంది శశి.

"వంట్లో బాగుండ లేదు శశీ." అని చెప్పి అక్కడున్న ఒక పూల చెట్టు ఆకును తెంపింది భవాని.

(సశేషం)



# అందని ఆశయం

రచన . శ్రీకూతురు రాంరెడ్డి

(గత సంచిక తరువాయి)

అరగంట వరకు ఇద్దరూ ఏవేవో మాట్లాడుకున్నారు.

తర్వాత భవాని తను సినిమాల్లో చేరిపోవడం తన తల్లి, దండ్రులకు ఇష్టం లేదని చెప్పింది.

శశి నవ్వి భవాని తల్లి, దండ్రులతో ఏకీభవించింది.

దాంతో భవాని మరీ దెబ్బతిని పోయింది.

"ఏం, శశీ...! నువ్వు కూడా అమ్మా, నాన్నలతో ఏకీభవిస్తావనుకోలేదు. నా పరిస్థితి నీవు చెబితే అమ్మా, నాన్నల ఒప్పించి నాకేదైనా దారి చూపిస్తావనుకున్నాను...నీలో ఇలాంటి ఉద్దేశ్యమున్నప్పుడు ఆ రోజు నాకు అడ్వర్టయిజు చూపించకుండా ఉంటే బాగుండేదిగా?" అంది దిక్కు మొహం వేసి.

"మీ అమ్మా, నాన్న ఉద్దేశ్యం నాకు తెలియదుగా! నువ్వొక నటివవుతా నంటే ప్రోత్సహిస్తారనుకున్నాను. కాని, వారు నీ ఆశయాలకు సంకెళ్ళు వేస్తూ అభ్యంతరం చెప్పినపుడు నేను మాత్రం ఏం చేస్తాను? వారికి సుతరామూ ఇష్టం లేనప్పుడు నువ్వు కాదని చేరిపోతే వారి మనస్సును క్షోభ పెట్టిన దానివవుతావు. నువ్వు సినిమాల్లో చేరకుండానే వుంటే బాగుండేదేమో భవానీ!"

"శశీ!"

"భవానీ! నిన్ను సినిమాల్లో చేరకూడదనడానికి అసలు వారి ఉద్దేశ్యం ఏమిటి?"

"పెళ్ళి చేస్తారుట."

"ఐతే ఇంకేం గప్ చుప్ గా చేసేసుకో! అప్పుడు నీ తల్లి, దండ్రుల ఇష్టాయిష్టాలతో పని లేదు. కట్టుకున్న భర్త ఊఁ అంటే చేరిపోవచ్చు"

శశి చెప్పింది ఏమాత్రమూ సమంజసం అనిపించ లేదు భవానికి.

పెళ్ళయాక ఏ స్త్రీయైనా సినిమాల్లో చేరిపోతానంటే ఏ భర్తా ఒప్పుకోడు.

ఏవో కొందరు తప్ప—

సినిమాల్లో చేరాక పెళ్ళి చేసుకుంటే అది వేరే విషయం.

ఇప్పుడు భవాని పరిస్థితి ఎటు కాకుండా ఉంది.

"నిజంగా నేను కట్టుకున్న భర్త ఒప్పుకుంటాడంటావా శశీ!" అమాయకంగా అడిగింది భవాని.

ఆమె ఆశయాన్ని వమ్ము చేయాలనిపించ లేదు శశికి.

ఆమె బాధ పడకుండా ఉండడానికి "తప్పకుండా ఒప్పుకుంటాడన్న నమ్మకం నాకుంది భవానీ! భార్య ఒక గొప్ప నటి అవుతుందంటే ఆయనకు మాత్రం ఎంత గౌరవం" అంది.

కొద్ది కొద్దిగా చీకటి పులుముకునే సరికి శశి మళ్ళీ రేపు కనిపిస్తానని - రాత్రంతా పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టుకోకని మరీమరీ చెప్పి వెళ్ళిపోయింది.

రాత్రి భోజనాలు చేస్తుండగా వరదరాజు కూడా_ "అమ్మాయ్! నువ్వే ఆలోచనలూ పెట్టుకోకుండా పడుకో. మనస్సంతా పాడయిపోతుంది. రెండు మూడు రోజుల్లో పెళ్ళి వారొస్తున్నారు. నీ పెళ్ళయాక నీ భర్త సరేనంటే నువ్వు తప్పకుండా సినిమాల్లో చేరిపోదువు గాని...ఆయన నీ ఆశయాలకు ఏకీభవిస్తాడని నా నమ్మకం" అన్నాడు

అటు శశి మాటలకూ_ఇటు తండ్రి మాటలకు భవాని మనసు పూర్తిగా నైర్మల్యం పొందింది.

# CROWN
## DEEP WELL JET PUMP




✻ LONG LIFE ✻ TROUBLE FREE
✻ SILENT PERFORMANCE.

*Manufacturers :*

CROWN MOTORS & PUMPS CO.
**2-B. MANIKKA KRISHNASAMY LANE**
**MADURAI-625001**


సంతోషంతో హృదయం ఉప్పొంగుతుంది.

పడుకునే ముందు నటరాజ విగ్రహానికి దణ్ణం పెట్టి, 'నా ఆశయాల్ని ఫలింపజేయు స్వామీ!' అని వేడుకొని మరీ పడుకుంది.

* * *

సత్యవతమ్మ ఎంతో బిజీగా ఉంది.

వియ్యాల వారికి ఏవేవో రకరకాల వంటకాలు చేస్తోంది.

కాలు నిలువనీకుండా ఆ గదిలోంచి ఈ గదిలోకి— ఈ గదిలోంచి ఆ గదిలోకి తెగ తిరుగుతుంది.

భవానికి కాబోయే అత్తగారు పార్వతమ్మకు ఏవేవో చెబుతుంది.

తానేదో ఒక పని చేసుకుంటూనే ఆమెకు ఇల్లంతా చూపుతుంది.

వరదరాజు మధ్య హాలులో కూర్చొని, సన్నిహితులు కాబోతున్న జగన్నాథం గారితో ఏవేవో మాట్లాడుతూ అప్పుడప్పుడు కాబోయే అల్లుడు కృష్ణమూర్తి వైపు చూస్తూ ఏదో మాట్లాడించ ప్రయత్నం చేస్తున్నాడు.

కృష్ణమూర్తి ఏం మాట్లాడాలో తెలియకో - సిగ్గు ముంచుకొచ్చో - ఏం మాట్లాడడం లేదు.

ఆయన చెబుతున్న దానికి తల ఊపుతూ ఊర్కుండి పోయాడు.

గదిలో శశి, భవానిని పూర్తిగా పెళ్ళి కూతురును చేసేసింది.

సూటిగా ఆమె మొహంలోకి చూసి - "అబ్బ! ఇప్పుడెంత అందంగా ఉన్నావనుకున్నావ్! నా పిచ్చిగాని ఇవన్నీ నీకెందుకూ? ఏ అలంకరణ లేకుండానైనా నిన్ను చూసి ఆయన ఐసై పోతాడు." అంటూ భవాని చెక్కిలిపై ముద్దు పెట్టుకుంది శశి.

భవాని సిగ్గుతో ముడుచుకు పోయింది.

"అబ్బ! ఏమిటా చిలిపి చేష్టలూ, నువ్వూనూ!" అంది చిరు కోపాన్నభినయిస్తూ.

శశి నవ్వి-"నిన్ను చూస్తే సాటి ఆడదానికి నాకే ముద్దు పెట్టుకోవాలనిపిస్తుంది. ఇక ఆ భర్తగారెంత ఇబ్బంది పెడతారో నిన్ను" అంది.

"ఛీ, పో!" అంటూ గిర్రున ప్రక్కకు తిరిగింది

భవాని.

ఇంతలో సత్యవతమ్మ గదిలోకి కాఫీల ట్రేతో ప్రవేశిస్తూ "ఏం శశీ, ఇంకా నీ సింగారం అవలేదా?" అంది.

"రెడీ! ఇక మీదే ఆలస్యం." అంది శశి.

"మాదేమీ లేదు. అమ్మాయి కోసమే చూస్తున్నారు వాళ్ళు" అంటూ ట్రేను భవాని చేతికందించి, తన దారిన వెళ్ళిపోయింది సత్యవతమ్మ.

"పద!" అంటూ భవాని భుజంపై చేయి వేసి ముందుకు నడిపించింది శశి

మెల్లగా అడుగులో అడుగు వేస్తూ వయ్యారంగా వెళ్ళి తలా ఒక కప్పు అందించి, ట్రే తల్లి చేతి కందించి అక్కడున్న చాపలో కూర్చుంది భవాని.

వియ్యాల వారు అడిగిన ప్రశ్నలకు ధైర్యంగా కూర్చుని తల ఎత్తే సమాధానం చెప్పింది.

కృష్ణమూర్తి మనస్సులోనే లొట్టలేస్తున్నాడు.

ఎలాంటి సంశయమూ, సందేహమూ లేకుండా తండ్రితో అమ్మాయి నచ్చిందన్నట్లు చెప్పాడు

అప్పుడప్పుడు కలగజేసుకుని ఏదో మాట్లాడుతుంది శశి.

వరదరాజు-జగన్నాథంల మధ్య అన్ని విషయాలూ ఐపోయాయి.

వరదరాజు తనకు కొడుకులు లేకపోవడంవల్ల తన ఆస్తినంతా అల్లుడి పేరిట రాస్తానని చెప్పడం వల్ల

TRADE MARK
PaNJU TEX
సాటిలేని
పంజుటెక్స్
P టెక్స్ హీరో
హాంక్‌కాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారింపులు
తయారించువారు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుపూరు_638602.

కట్నం విషయంలో ఏలాంటి సంశయమూ రాలేదు జగన్నాథం గారికి.

ఇతర మామూళ్ల సంశయం అంతకంటే రాలేదు.

అంతా నిశ్చయమై పోయింది.

వరదరాజు, జగన్నాథం ఇద్దరూ ముహూర్తం కుదుర్చడానికి శాస్త్రుల దగ్గరికెళ్ళారు.

ఈ మధ్య ఓ గదిలో ఒంటరిగా కూర్చున్న కృష్ణమూర్తి దగ్గరికి శశి వెళ్ళి కలుపుగోలు చేసుకుని, భవాని సినిమా నటి కాబోతున్న విషయం చెప్పి అతని అభిప్రాయం రాబట్టాలని చూసింది.

అతడు ఎలాంటి సంశయమూ లేకుండా, సంతోషంగా ఒప్పుకోవడం - అసలు భవానికంటే తనకే ఎంతో సంతోషం కల్గింది.

గబగబా భవాని దగ్గరికెళ్ళి అదే శుభ వార్త భవాని

మావద్ద ఈ దిగువ కనపరచిన కమలములు కలర్స్‌లోనూ, తెలుపులోనూ దొరకును.




గుల్జార్ డైమండ్ కంపెని, తిరుచిరాపల్లి - 620008

J.K. FANCY WEARS

TRADE MARK

PRINTED COLOURS FOR--
GENTS, LADIES AND CHILDRENS

MFGR

JIMMI KNITTERS
TIRUPUR-638602.

చెవిలో చెప్తే సంతోషంగా శశిని వాటేసుకుని ఆమె చెక్కిలిపై ముద్దెట్టుకుంది.

ఆమె హృదయం పూర్తిగా పరవశించి పోయింది.

వేయి వీణియలు ఆమెలో మ్రోగినట్లుంది.

శత కోటి పూల వర్షం ఆమెపై కురిసినట్లయింది.

♦ ♦ ♦

పెళ్ళి పందిరంతా ఇటు రికార్డులతో - అటు మేళ తాళాలతో, మరొక దిక్కు బంధువుల కోలాహలంతో ఎంతో సందడిగా ఉంది.

భవానికి సంబంధించిన బాయ్ ఫ్రెండ్స్, గర్ల్ ఫ్రెండ్స్ అందరూ వచ్చారు.

పగటి పూట రంగు రంగుల బల్బులతో శోభిల్లుతున్న పెళ్ళి పందిరిలో కూర్చుని ఓరగా ప్రక్కనున్న కృష్ణ మూర్తిని చూస్తూంది భవాని.

ప్రక్కనే మరో నలుగురు స్నేహితురాండ్రతో కూర్చొని ఏవేవో వసపిట్టలా వాగుతుంది శశి,

శాస్త్రిలు అందరికీ అక్షింతలు పంచి, కొబ్బరి కుడకలో మంగళ సూత్రమూ, ఎండు కర్జూరపు పండూ మరి నాలుగు పోక చెక్కలూ ఉంచి మంత్రం చదువుతూ అందరి చేతులూ తాకించాడు

గట్టిగా వాయించమన్నట్లు సన్నాయి వారికి సైగ చేసి, కుడకలో ఉన్న మంగళ సూత్రాన్ని తీసి కృష్ణ మూర్తి చేతికందించాడు.

అంతా సినిమాల్లో లాగ అనిపిస్తుంది భవానికి

తానిప్పుడు షూటింగులోనే ఉన్నట్లు అనుభూతి పొందుతుంది.

తన మెళ్ళో ఎప్పుడు మూడు ముళ్ళు పడ్డాయో తెలియలేదు

శాస్త్రిలు కృష్ణమూర్తిని పెళ్ళిపీట మీది నుండి లేపాడు.

శశి భవానిని నడుంపట్టి లేపింది

పందిరి చుట్టూ ఏడడుగులు నడుస్తూంటే - ఏదో సినిమాలో సుఖాంతం అయ్యాక నాయికా - నాయకుల - పెళ్ళి చేసుకోవడం ఏడడుగులు నడవడం - ఇవన్నీ భవాని హృదయంలో ఎంతో తీయగా కదలాడుతున్నాయి.

పెళ్ళి తతంగమంతా జరిగిపోయింది.

భవానిని ఒక గదిలో కూర్చుండబెట్టి స్నేహితురాండ్రు ఏవేవో కబుర్లు చెబుతున్నారు.

ప్రెజంటేషన్స్ ఇచ్చేవారంతా-"విష్ యూ స్వీట్ లైఫ్, అండ్ బికమ్ ఏ గ్రేట్ స్టార్-" అంటూ దీవిస్తున్నారు.

ప్రతీ ఒక్కరూ; బాయ్ ఫ్రెండ్స్ గర్ల్ ఫ్రెండ్స్ అంతా 'నువ్వొక గొప్ప నటివి కావాలి' అంటూ ఆశీర్వదిస్తుంటే భవాని సంతోషంతో తబ్బిబ్బై పోతుంది.

ఇంతలో ఒక కుర్రాడు భవానికి 'ఇప్పుడే ఈ కవరు పోస్టుమెన్ ఇచ్చి వెళ్ళాడ'ని ఓ కవరు తెచ్చి భవానికి ఇవ్వమని శశికి అందించి వెళ్ళిపోయాడు.

శశి ఆ కవరు భవానికిచ్చి విప్పి చదవమంది.

భవాని కవరు విప్పింది

అందులో 'సాధ్యమైనంత తొందరలో మీరు

మద్రాసు చేరగలరు మేము తలపెట్టిన చిత్రం త్వరలోనే షూటింగు ప్రారంభించగలము. మీ రాకకై మా షూటింగ్ దినం ఆధారపడి ఉంటుంది.' అని ఉన్న పదాల్ని చూసేసరికి భవాని గుండె ఒక్కసారిగా కడలి కెరటంలా పొంగి పోయింది.

ఉత్తరాన్ని అక్కడున్న అందరికీ చూపించింది.

నటరాజును మనసులో ప్రార్థించుకుంది.

'ఈ కవరు కొన్ని రోజులు గడిచాక వస్తే బాగుం డేది. ఇప్పుడే ఎలా వెళ్ళడం' అని కొద్దిగా బాధపడింది.

అనుకోకుండా సందడిగా సాయంత్రం ఏడు గంటలు దాటి పోయింది.

రాత్రి ఎనిమిది గంటలైంది.

భోజనాలయ్యాక కొందరు పడుకున్నారు.

మరి కొందరు మగాళ్ళు పేకాడుకుంటున్నారు.

శశి, మరో నలుగురు స్నేహితురాండ్రు పడక గదిని శోభాయమానం చేసి, భవానిని కొత్త బట్టలతో, పూల మాలలతో అలంకరించి పన్నీరు జల్లారు.

ఏవో పాత సినిమాలోని పాట తలా నాలుగు ముక్కలు చదివి, భవానిని శోభనం గదిలోకి తోసి, బయటికి తలుపేశారు.

చేతిలోనే పట్టుకున్న కవరును పడకపై కూర్చున్న కృష్ణమూర్తికి చూపించి అతనిని వాటేసుకోవాలను కుంది.

కాని, ఏవో అనూహ్యమైన బిడియం ఆమె లోనికి జారబడి ఆ పని చేయనీయలేదు.

అక్కడే నిలబడి పోయింది.

సిగ్గు బరువుతో నిండిపోయిన మొహాన్ని కొద్దికొద్దిగా పైకెత్తి కృష్ణమూర్తి వైపు చూసి - తల నేల వాల్చు కుంది.

కృష్ణమూర్తి మెల్లగా పడక పైనుంచి లేచి, భవానికి చేరువై ఆమె రెండు బుజాలు పట్టుకొని-ఆమె మొహం లోకి చూడ్డానికి ప్రయత్నించాడు.

భర్త చేరువయ్యేసరికి ఆమెలో ఒక రకమైన కంపనం బయలు దేరింది.

నేల వాల్చుకున్న మొహాన్ని ఎంత ప్రయత్నించినా పైకి ఎత్తుకొని అతని మొహంలోకి చూడలేక పోయింది.

అలాగే ఉండి తన చేతిలో ఉన్న కవరును భర్త చేతి కందించింది.

"ఏంటిది భవానీ!" ఆశ్చర్యంగా అడిగాడు కృష్ణ మూర్తి కవరునందుకుంటూ.

"విప్పి చూడండి." ఆ మాటలామె లోంచి అనూ హ్యంగా వెలువడ్డాయి.

కృష్ణమూర్తి కవరును విప్పి, అందులో ఉన్న కాగి తాన్ని తీసి చదివి "భవానీ! నేను నిజంగా దురదృష్ట వంతుణ్ని." అన్నాడు.

ఒక్కసారిగా తలెత్తి అతని మొహంలోకి బిడియం లేకుండా ఆశ్చర్యంగా చూడసాగింది భవాని.

"అవును భవానీ! ఒక నటి కాబోతున్న అందమైన అమ్మాయి నా భార్య కాబోతుందని ఎంతగానో గర్వ పడ్డాను, పెళ్ళి చూపులయ్యాక కొద్ది రోజులకు నాన్న గారికి ఈ విషయం తెలిసి మండి పడ్డాడు. ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదన్నాడు. నాన్నగార్ని సరిపుచ్చ డానికి నేను చేసిన ప్రయత్నమంతా బూడిదలో పోసిన పన్నీరే అయింది. 'అది సినిమాల్లో చేరి నీకందకుండా పోయి, నలుగురి కౌగిళ్ళలో ఒదిగి పోతుంటే చూస్తూ ఆనందిస్తానంటావు...వీల్లేదు. దాన్ని నువ్వు పెళ్ళి చేసుకోవడానికి వీల్లేదు. దాన్నే నువ్వు పెళ్ళి చేసు కోవాలనుకుంటే అది ఆ సంగతి మరచిపోవాలి.' అంటూ నాపై విరుచుకు పడ్డారు. నాన్నగారి ముందు నేనేం మాట్లాడలేక పోయాను. నిన్ను వదులుకోలేక నేను- నాన్నగారి చేతిలో చేయి వేసి ప్రమాణం చేశాను... మా నాన్నగారు నీ ఆశయాన్ని అందకుండా చేసినందుకు నన్ను క్షమించు భవానీ!" అంటూ ఆమె రెండు బుజాలు పట్టుకొని కుదిపాడు.

భవాని మనస్సు ఎప్పుడో స్థిమితం తప్పి పోయింది.

నిశ్చలంగా నిలబడి పోయిన ఆమె కళ్ళనుండి ఏక ధాటిగా కారుతున్న నీటిని తుడవలేక అమాయకంగా ఆమె వైపు చూస్తూ నిలబడి పోయాడు కృష్ణమూర్తి.

భవానీ! నాకు నచ్చిన పిల్లను పెళ్ళి చేయాలనే కోరికతో నేనూ మా నాన్నా ఆడిన నాటకమే నీ సినిమా సెలెక్షన్ అని కృమూర్తి అన్నప్పుడు, భవాని తెల్ల మొహం వేసింది.